రహదారులను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కృషి

- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నాయకుని లక్షణం
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- రహదారులు, డ్రెయినేజీల నిర్మాణానికి శంకుస్థాపన



పెదపాడు మండలంలోని కొత్తూరు- ముప్పర్రు- పెదపాడు రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: విలువలతో విస్వసనీయతో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం రాజకీయ నాయకుని లక్షణమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం ఆయన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి పెదపాడు మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. రూ.3 కోట్ల ఎస్ఆర్ నిధులతో కొత్తూరు నుంచి ముప్పర్రు, వీరమ్మకుంట మీదుగా పెదపాడులో కలిసే రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం వీరమ్మకుంటలో జలజీవన్ మిషన్ నిధులు రూ.50.50 లక్షలతో పైపులైన్ నిర్మాణానికి, రూ.90 లక్షల జిల్లా పరిషత్ నిధులతో సీసీ రహదారి నిర్మాణానికి, మరో రూ.15 లక్షల మండల పరిషత్ నిధులతో సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ప్రజలకు సేవకుడిగా ఉంటానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారని అదే విధానాన్ని పార్టీ శ్రేణులు అవలంభించాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుండాలనే ఆశయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. నియోజకవర్గంలో రహదారులన్నీ అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. గండిచెరువుగట్టు వడ్డిగూడెం రహదారికి నాయుడుగూడెంలో శంకుస్థాపన చేస్తున్నామన్నారు. వంగాయగూడెం పెరికీడు రహదారి అభివృద్ధిలో భాగంగా పెరికీడులో 400మీటర్లు, వసంతవాడలో 450 మీటర్లు, తోటగూడెంలో 450 మీటర్లు, పెదపాడులో 1,700 మీటర్లు, కొత్తూరు నుంచి వంగాయగూడెం వరకు 2,600 మీటర్ల మేర 7మీటర్ల వెడల్పున సీసీ రహదారి నిర్మిస్తున్నట్టు చెప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మండలంలోని దాదాపు అన్ని రహదారులు నిర్మాణం పూర్తి చేసామన్నారు. వంగాయగూడెం- పెరికీడు రహదారిని రూ.50కోట్ల నిధులతో రహదారి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. పెదపాడు సెంటర్‌లో 10మీటర్లు మేర సర్కిల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్ చౌదరి, మండల సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గొట్టాపు నర్సింహరావు, సంబంగి శ్రావణ్‌కుమార్, సర్పంచ్‌లు కడిమి పద్మావతి, మరడాన చంటిబాబు, ఘంటసాల మోషే, జయమంగళ బుచ్చిబాబు, గుణుపూరు మహేష్, మాజీ సర్పంచ్ దాసరి కనక సింహాచలం, కడిమి గోవిందరావు, దాసరి శ్రీను, రెడ్డి జగన్, మండల కొండలరావు, తేరా ఆనంద్ పాల్గొన్నారు.

నాయుడుగూడెంలో

పెదపాడు మండలంలోని నాయుడుగూడెంలో రూ. 3.91కోట్లతో గండిచెరువుగట్టు నుంచి నాయుడుగూడెం గుడిపాడు మీదుగా వడ్డిగూడెం వెళ్లే రహదారికి శంకుస్థాపన చేసారు. అనంతరం రూ.40లక్షల జిల్లా పరిషత్ నిధులతో సీసీ రహదారి, డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, స్థానిక సర్పంచ్ సిద్దాబత్తిన జోజమ్మ, మారుమూడి కృపామణి ముంగర రమేష్ కొత్తూరు విమలారావు పాల్గొన్నారు. వీరమ్మకుంటలో 40మందికి ఇళ్ల పట్టాలు, 10మందికి ఎస్టీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. 10మందికి ఇళ్ల రుణాలు నూతనంగా మంజూరయ్యాయని వాటిలో ఆరుగురుకి ప్రభుత్వ కొలతల ప్రకారం ఇళ్ల నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు.

వైఎస్సార్ సీపీ నేతలకు ఎమ్మెల్యే అభినందన

వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకత్వానికి ఎంపికైన వారిని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు అభినందించారు. దెందులూరు నియోజకవర్గంలో మేకా లక్ష్మణరావు, ఏలూరు జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా ఆళ్ళ సతీష్ చౌదరి, ఏలూరు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. పోకల రాంబాబు, గుత్తా ప్రసాద్, గుడిపూడి రఘు, కండది వసంతలక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమితులయ్యారు. జిల్లా కమిటీలో నియమితులైన నాయకులు పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి సమన్వయం, ప్రణాళిక, అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గృహనిర్మాణ శాఖ వైస్ చైర్మన్

దెందులూరు: రాష్ట్ర గృహనిర్మాణ శాఖ వైస్ చైర్మన్ ఎస్‌పీఆర్ విఠల్‌కుమార్, గృహనిర్మాణ సంస్థ ఉద్యోగులు శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని కలిశారు. గృహనిర్మాణ శాఖలో ప్రధాన సమస్యగా ఉన్న పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు ఇతర ప్రభుత్వ సంస్థలు మాదిరిగానే గృహనిర్మాణ శాఖకు కూడా వర్తింపజేయాలని ఉద్యోగులు కోరారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వచ్చే నెలలో ఏలూరు జిల్లాకు వస్తున్నారని ఆ సమయంలో ఈ సమస్యపై మాట్లాడతానన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సీనియర్ అసిస్టెంట్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, యూనియన్ నేతలు ఉన్నారు.

బాలుడికి వినికిడి యంత్రం అందజేత



చేబ్రోలులో రత్నకుమార్‌కు వినికిడి యంత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: చేబ్రోలులో నందారపు ఏసురాజు కుమారుడు రత్నకుమార్ వినికిడి సమస్యతో బాధడుతున్నాడు. ఆ విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు దృష్టికి తీసుకువెళ్లారు. వినికిడి యంత్రానికి సంబంధించి రూ.3.36 లక్షలు సీఎం సహాయ నిధి మంజూరు చేయించారు. వినికిడి యంత్రాన్ని లబ్ధిదారుడికి శనివారం ఎమ్మెల్యే వాసుబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, మాజీ సర్పంచి కరణం బుజ్జి, ఎంపీటీసీ షాజహాన్, నాయకులు ఆకుల రాజ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తా బుజ్జి పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

పెదవేగి: బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక రుగ్మత అని, బాల్య వివాహాలను అరికట్టినప్పుడే సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుందని పెదవేగి మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం. జ్యోతి అన్నారు. పెదవేగిలోని జిల్లా. పరిషత్ ఉన్నతపాఠశాలలో మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీఈటీ ధనలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

క్లుప్తంగా

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమీక్ష

దెందులూరు: నియోజకవర్గంలో భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బీఎల్ఓల విధి నిర్వహణ, మండల అధికారుల పర్యవేక్షణ అంకితభావంతో పనిచేయాలని కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే సత్యనారాయణ అన్నారు. శనివారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని బీఎల్ఓలు, తహసీల్దార్లు, అసిస్టెంట్ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటింటి పరిశీలన, చనిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం, జనవరి 2022 నుంచి మార్చి 2023 వరకు తొలగించిన ఓటర్ల పరిశీలన తదితర అంశాలపై మండలాల వారీగా అసిస్టెంట్ ఎన్నికల అధికారులు బీఎల్ఓలతో సమీక్షించారు. పలు సూచలను చేశారు. సమీక్ష సమావేశంలో దెందులూరు తహసీల్దార్ నాంచారయ్య, పెదవేగి తహసీల్దార్ నాగరాజు, దెందులూరు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, బీఎల్ఓలు ఉన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు బందారు నాగరాజు తదితరులు

ఉంగుటూరు: మదర్ థెరిస్సా సేవలు ఆదర్శనీయమని నారాయణపురం ఎంపీటీసీ, ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బందారు నాగరాజు అన్నారు. నాగరాజు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు శనివారం గ్రామంలో నిర్వహించారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా నారాయణపురం హెల్త్ సెంటరు వద్ద తాడేపల్లిగూడెం వైష్ణవి ఆసుపత్రి సిబ్బందితో ఉచిత సుగరు వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి డాక్టరు పెనుగొండ బాలకృష్ణ వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు, వృద్ధులకు రొట్టెలు, పండ్లు నాగరాజు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తొలుత మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ ఉంగుటూరు మండల అధ్యక్షుడు మరడ మంగరావు, సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, నారాయణపురం ఉపసర్పంచి అడపా శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పీహెచ్‌సీ డాక్టరు సుబ్బరాజు వర్మ, నేదూరి గంగాధరరావు, మతుకుమిల్లి శ్రీధర్, ఉండ్రాజవరపు భుజంగ రావు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి మదర్ థెరిస్సా

పెదవేగి: ఆదర్శమూర్తి మదర్ థెరిస్సా సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్ రవిశంకర్ అన్నారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని శనివారం పెదవేగి మండలం వంగూరులోని జేజే కరుణోదయ మానసిక వికలాంగుల పాఠశాలలో మదర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.సర్పంచి చీలి రూతు జోసఫ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాల ప్రారంభం

భీమడోలు: గుండుగొలనులోని సీతారామ స్వామి ఆలయంలో శనివారం రాత్రి నుంచి పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పవిత్రోత్సవాల్లో భాగంగా స్వామి వారిని పుష్పాలతో సుందరంగా అలంకరించి ముస్తాబు చేసారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండ గంగారాజ్‌కుమార్ పర్యవేక్షణలో పూజారులు సుధీరాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

జిమ్నాషియం ప్రారంభం

ఏలూరు(మెట్రో): ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్మించిన జిమ్నాషియంను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ సతీమణి డా.మానస, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్వో ఏవీఎస్ఎస్ మూర్తి, ఆర్డీఓ కె.పెంచల కిషోర్, ఆఫీసర్స్ క్లబ్ సెక్రటరీ ఎంవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. జిమ్నాషియంలో డంబెల్స్ మొదలు ట్రెడ్ మిల్స్ వరకు వివిధ వ్యాయామ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ నడక, వ్యాయామంపై కొంత సమయం కేటాయించి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని సూచించారు. జిమ్నాసియంను నిర్మించిన ఎస్ఎల్‌వీ కన్‌స్ట్రక్షన్ పి.శ్రీనివాస రాజును కలెక్టర్ అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు (టూటౌన్): ఏజెన్సీ సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. హాస్టల్స్‌లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. బుట్టాయిగూడెంలో ఎస్టీ బాలుర హాస్టల్ శిథిలావస్థకు చేరడంతో రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న డిగ్రీ కళాశాలలో పడుకోవాల్సి వస్తోందన్నారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాకి నాని, జిల్లా ఉపాధ్యక్షుడు బి.వినోత్, నగర అధ్యక్షుడు ఎం.క్రాంతి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత

- సత్యవోలులో రూ.13 కోట్ల అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



పెదపాడు మండలం సత్యవోలులో మహిళకు రేషన్ కార్డు అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని సత్యవోలులో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతోపాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని, డ్రెయినేజీ అభివృద్ధి చేయాలని ప్రజలు కోరడంతో వెంటనే అధికారులను ఆదేశించారు. తొలుత నాయుడుగూడెం నుంచి సత్యవోలు వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అడగు అడుగునా పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ఈ గ్రామానికి ఎప్పుడూ వచ్చినా అమితమైన ప్రేమాభిమానాలు చూపుతున్నారని అన్నారు. అందరం కలిసి పోరాడదామని చెప్పి ధైర్యాన్ని ఇచ్చిన వ్యక్తి ఘంటా ప్రసాదరావు అని చెప్పారు. అవకాశం వచ్చినప్పుడు ఘంటా పద్మశ్రీ ప్రసాదరావుకు జెడ్పీ చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కోరామన్నారు. ఘంటా ప్రసాదరావు, పద్మశ్రీపై ఉన్న అభిమానంతోనే ముఖ్యమంత్రి జగన్ జెడ్పీ చైర్మన్ పదవి కేటాయించారని చెప్పారు. గ్రామంలోని వైకుంఠపు రంగారావు కుటుంబం పార్టీకి ఎంతో అండగా ఉండేదన్నారు. పెదపాడు- సత్యవోలు రహదారి అభివృద్ధి చేశామన్నారు. వంగాయగూడెం- పెరికీడు రహదారి రూ.55 కోట్లతో నిర్మిస్తున్నామని, నాయుడుగూడెం- వడ్డిగూడెం రహదారికి రూ. 3.91కోట్లు కేటాయించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. సత్యవోలు గ్రామాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామన్నారు. సత్యవోలులో రూ. 8కోట్లు సంక్షేమం, రూ.5.30 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేసినట్టు తెలిపారు. గత పాలనలో చేసిన అభివృద్ధికి, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ విమర్శకులకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సవాల్ విసిరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.4లక్షల సొంత నిధులు ప్రసాదరావు అందించారని గుర్తు చేసారు. కాలువపై రేవులు నిర్మించారని, తన సొంత స్థలాన్ని సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందిస్తున్నారని చెప్పారు. త్వరలోనే సబ్‌స్టేషన్ నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవికుమార్, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, డీపీపీ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్ చౌదరి, మండల సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గొట్టాపు నర్సింహరావు, వైస్ ఎంపీ రెడ్డి స్వర్ణకుమారి, సంబంగి శ్రావణ్‌కుమార్, మరడాన చంటిబాబు, ఘంటసాల మోషే, జయమంగళ బుచ్చిబాబు, గుణుపూరు మహేష్, మాజీ సర్పంచ్ దాసరి కనక సింహాచలం, కడిమి గోవిందరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ముంగర రమేష్, బత్తుల ఏసురాజు, కొత్తూరు విమలారావు, తేరా ఆనంద్, కామిరెడ్డి నాని, మండల కొండలరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి



వాసుబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సోమరాజు

గణపవరం: వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన నడింపల్లి సోమరాజు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సీసీ జిల్లా కార్యదర్శిగా తనను మూడోసారి నియమించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వాసుబాబును దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ విజయానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా సోమరాజు అన్నారు. అందరినీ సమన్వయం చేసుకుని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 175 సీట్లలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్యే వాసుబాబు సూచించారు. పార్టీ నిడమర్రు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి తెనాలి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గణపవరంలో ప్రారంభోత్సవాలు

ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుతో కలిసి ఈనెల 27వ తేదీ ఆదివారం గణపవరంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు అడబాల రవి, సుభాష్ తెలిపారు. సాయంత్రం 3.30 గంటలకు గణపవరం వైఎస్సార్ కాలనీలో సచివాలయం-2 పరిధిలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తారు, సాయంత్రం 4 గంటలకు గణపవరం వెలంపేటలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-3 భవనాన్ని ప్రారంభిస్తారు. 5 గంటలకు గణపవరం శివాలయం వద్ద రూ.43.60లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-4 భవనాన్ని ప్రారంభిస్తారు. 5.30 గంటలకు గణపవరం గ్రామ సచివాలయం -1 పరిధిలో రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభిస్తారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఈకార్యక్రమాల్లో పాల్గొనాలని వారు కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక పరిశీలన



గుళ్లపాడు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జేడీ రామకృష్ణ

ఉంగుటూరు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లులు, పిల్లలల్లో రక్తహీనత లేకుండా చూసుకోవాలని ఆ బాధ్యత కార్యకర్తలు, వైద్య సిబ్బందిపై ఉందని వ్యవసాయ శాఖ జేడీ రామకృష్ణ తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో మండల, జిల్లాస్థాయి అధికార్లు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేస్తున్న విషయం తెల్సిందే. అందులో భాగంగా శనివారం జేడీ రామకృష్ణ నాచుగుంట పంచాయతీలో, గుళ్లపాడు, యర్రమళ్ల, నాచుగుంట, కొత్తగూడెంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులతో ఆయన పౌష్టికాహారం పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఎస్ఎం బి. ధనలక్ష్మి, సూపర్‌వైజర్ బొమ్మి ధనలక్ష్మి, హెల్త్ విజిటర్ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. శుక్రవారం తహసీల్దారు వెంకటరమణ కైకరంలో, ఎంపీడీవో ఆంజనేయులు ఉంగుటూరు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

ఆయిల్‌పామ్ సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



జోగన్నపాలెంలో ఆయిల్ పామ్ పంటపై రైతులకు శిక్షణనిస్తున్న సీనియర్ మేనేజర్ పీ మోహన్

దెందులూరు: ఆయిల్‌పామ్ రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తోటలో వచ్చే కొమ్ముపురుగు, తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని పతంజలి ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ అంపాపురం పామ్ ప్లాంటేషన్ సీనియర్ మేనేజర్ పీ.మోహన్ అన్నారు. శనివారం మండలంలో జోగన్నపాలెంలో రైతు పసుపర్తి గోపాలకృష్ణ పామాయిల్ తోటలో ఆయిల్‌పామ్ పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొమ్ము పురుగు నివారణకు బయోకంట్రోల్ పద్ధతిలో ఎలాంటి జాగ్రత్తలు రైతులు తీసుకోవాలనే అంశంపై పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గ్రామాలవారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. జీవన నియంత్రణ పద్ధతి ద్వారా ఎటువంటి హానీ కలగకుండా కొమ్ముపురుగు నివారించవచ్చని అన్నారు. జీవన నియంత్రణ అనగా మెటరైజమ్ అనోసోప్లేను లీటరుకు 15 నుంచి 20 ఎంఎల్ మందును కలిపి మొక్క మొదళ్ల చుట్టూ, పేడ, పెంటకుప్పలపై పిచికారీ చేయాలని, తరువాత మందు పనితనం మూడు రోజులు తరువాత కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు డెమో పద్ధతిలో వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జోగన్నపాలెం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

వివాదాలు సృష్టించడమే లక్ష్యంగా లోకేశ్ పాదయాత్ర

భీమడోలు: వివాదాలు సృష్టించడమే లక్ష్యంగా లోకేశ్ పాదయాత్ర సాగుతోందని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్రలను చేయాల్సి ఉండగా మాజీ సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేశ్ వాటి అర్థాన్ని మార్చి ఆ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి ఆయా కుటుంబాల్లో తీరని వ్యధను మిగిల్చుతున్నారని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్ అన్నారు. భీమడోలులో ఆయన శనివారం ఆయన మాట్లాడుతూ పుంగనూరులో చంద్రబాబు కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులపై దాడి చేయించాడని, ఏలూరు జిల్లాలో నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో కార్యకర్తలను రెచ్చగొడుతున్నాడని విమర్శించారు. తండ్రీకొడుకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో ఆపార్టీ కార్యకర్తలు దాడి చేసి పోలీసుల కేసుల్లో ఇరుక్కున్నారని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సువర్ణాక్షరాలతో నిలిచి ఉంటుందని అన్నారు. చంద్రబాబు, లోకేశ్ తమ ఉనికిని కాపాడుకోవడానికి పాదయాత్ర చేస్తున్నారని, దీని వల్ల ప్రజలకు ఒరిగేదీమీ లేదని ఆయన విమర్శించారు.

మదర్‌థెరిస్సా సేవలు ఆదర్శనీయం



గణపవరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న లయన్స్ సభ్యులు

గణపవరం: రోగులను ఆదరించి, వారికి సాంత్వన చేకూర్చి రోగాలను తగ్గించిన మదర్ థెరిస్సా సేవలు ఆదర్శనీయమని లయన్స్ సభ్యులు అన్నారు. శనివారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా గణపవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణపవరం పీహెచ్‌సీ, ఇతర ప్రైవేటు ఆస్పత్రులలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారులు సంతోష్, కిరణ్మయి మాట్లాడుతూ మదర్‌థెరిస్సా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రావూరి నాగరాజు, మాజీ అధ్యక్షుడు కె.సత్యనారాయణమూర్తి, చవ్వా రవి, అబ్దుల్ గఫూర్, లయన్స్ సభ్యుడు కాకర్ల వినాయక, క్రొవ్విడి విశారద పాల్గొన్నారు.

గణపవరం మండలం కాశిపాడులో మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా క్షత్రియ సేవాసమితి, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. తొలుత ఆరోగ్య ఉప కేంద్రంలో మదర్‌థెరిస్సా విగ్రహానికి సర్పంచ్ కోట నాగేశ్వర రావు, ఎంపీటీసీ పి.పద్మావతి రమేష్‌రాజు, జిల్లా పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏఆర్‌కే పరమేశ్వర్లు, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, సొసైటీ చైర్‌పర్సన్ కోట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిన్నం సిల్వస్టర్‌రాజు, వేగేశ్నసర్రాజు, ఐ.రామకృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదర్‌థెరిస్సా విగ్రహదాత కోట ఆదినారాయణ ఆశవర్కర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో 150 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.

గణపవరం లియోక్లబ్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతిని చాణక్య జూనియర్ కాలేజీలో నిర్వహించారు. పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కె.సత్యనారాయణమూర్తి, అడబాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణపై అవగాహన

ఏలూరు టౌన్: రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలకు రక్షణ కవచంగా హెల్మెట్ ఉంటుందని, మోటారు సైకిల్‌పై ప్రయాణించేవారు విధిగా హెల్మెట్ ధరించాలని ఏలూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి శ్రీహరి సూచించారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో ఏలూరు ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంత కుమారి ప్రత్యేక శ్రద్ధతో మోటారు సైకిల్‌పై ప్రయాణించేవారికి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఏలూరు జాతీయ రహదారి కలపర్రు టోల్‌ప్లాజా వద్ద ప్రాంతీయ రవాణాశాఖ అధికారి కె.శ్రీహరి వాహన తనిఖీలు చేశారు. వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. అధికారులు కె.విజయరాజు, జి.ప్రసాదరావు, కేవీఎస్ ప్రసాద్, ఏఎంవీఐ స్వామి, నరేంద్ర వాహన తనిఖీలు చేశారు. హెల్మెట్ అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఓ శ్రీహరి మాట్లాడుతూ జాతీయ రహదారులు, ప్రధాన రోడ్లపై ప్రయాణించేవారు సురక్షిత రీతిలో వాహనాన్ని నడపాలని సూచించారు. మోటారు సైకిళ్లపై ప్రయాణించేవారు అతివేగం, నిర్లక్ష్యంగా నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

చెక్కుల అందజేత

ఏలూరు(మెట్రో): మండవల్లి మండలం మండవల్లికి చెందిన తేరా కుమార్ కడప సెంట్రల్ జైల్లో శిక్షను అనుభవిస్తూ మరణించారు. దీంతో ఆయన కుటుంబానికి న్యాయ పరంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూరు చేసింది. కుమార్ భార్య కూడా మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారులు అఖిల్ దత్, నిఖిల్ దత్‌లు చెరో రూ.2 లక్షలు చొప్పున చెక్కులను శనివారం ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో జేసీ బి.లావణ్యవేణి అందజేశారు. డీఆర్‌ఓ ఏవీఎస్ఎస్ మూర్తి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.